17 వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,16 ఏప్రిల్ 2024

వైయస్సార్సీపీలోకి భారీగా చేరికలు

-కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం 18 వ వార్డు తాళ్ల ముదునూరు పాడులో సుమారు వందమందికి పైగా యువకులు, పెద్దలు సోమవారం రాత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

18వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, మాజీ కౌన్సిలర్ మేడపాటి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కొట్టు సమక్షంలో ముదునూరుపాడు ప్రాంతానికి చెందిన సుమారు వంద మందికి పైగా యువకులు, పెద్దలు పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన తాడేపల్లిగూడెంలో అభివృద్ధికి, శాంతి భద్రతలకు కొట్టు సత్యనారాయణ నాయకత్వాన్ని బలపరుస్తూ తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారంతా ప్రకటించారు.

మంచినీటి వనరులన్నీ నింపుకోవాలి

జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్న్యూస్: కాల్వలు కట్టేలోపుజిల్లాలోని మంచినీటి వనరులన్నింటిని యుద్ధప్రాతిపదికన నింపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్వె.ప్రసన్న వెంకటేష్–సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వేసవిలోత్రాగునీటిసరఫరా, ఎన్నికల సంసిద్ధతపై అధికారులతోసోమవారంనిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యంగా కైకలూరు ప్రాంతంలోని కేంప్ బెల్, పోల్ రాజు కెనాల్ కు సంబంధించి శివారు ప్రాంతాలకు త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాల న్నారు.వేసవిలో త్రాగునీటిసరఫరాలో చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా,గోదావరి, తదితర కాల్వల ద్వారా త్రాగునీటి అవసరాలకు గాను మంచినీటి వనరులనుపూర్తిస్థాయిలో నింపుకో వాలని, శివారు ప్రాంతాల చెరువుల వరకు నీరు వెళ్లేలా అధికారులుప్రత్యేకశ్రద్ధ తీసుకుని పర్యవేక్షించాలన్నారు.త్రాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశంఉన్నప్రాంతాలను ముందుగానే గుర్తించి,వాటిపరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. కెనాల్స్ నుండి అనధికార మోటార్ల ద్వారా నీటి తరలింపు కట్టడి చేసేందుకు మండల స్థాయి బృందాలుచర్యలు తీసుకొనేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. గోదావరి కెనాల్కు సంబంధించి ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని మంచినీటి చెరువులను నిర్దేశించిన సమయంలోగా నింపుకునేలా ఏలూరు నగరపాలక సంస్థకమీషనర్, ఆర్డబ్ల్యూఎస్ సూపెరింటెండింగ్ ఇంజినీర్లు సమన్వయము చేసుకోవాలన్నారు.

నేడు జరిగే జగన్ సభను విజయవంతం చేయాలి

- భీమవరంలో ప్రాంగణాన్ని పరిశీలించిన ఎంపీ మిధున్ రెడ్డి

భీమవరం,మేజర్న్యూస్: భీమవరంలో ఈనెల 16వ తేదీ మంగళవారం జరిగే వైఎస్ఆర్సిపి తలపెట్టిన మేముసిద్ధంబస్సుయాత్రను విజయ వంతం చేయాలనిపార్టీ శ్రేణులుకు,వైయస్సార్ కుటుంబ సభ్యులు, అభిమానులకు ఉభయ గోదావరి జిల్లాల వైసిపి కో–ఆర్డినేటర్,ఎంపి ఎం మిధున్ రెడ్డి పిలుపునిచ్చారు. భీమవరంలో జరగబోయే సభ ప్రాంగణాన్ని సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు,అలాగే సిఎం జగన్ చేస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైందని,అలాగేఈసభనుకూడా విజయ వంతం చేయాలన్నారు,ఈసభా ప్రాంగణంలో పశ్చిమ గోదావరి,తూర్పు గోదావరి,జిల్లాలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించి,పరిచయం చేస్తారని ఆయన అన్నారు. ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఇదే భీమవరంలో ఏర్పాటుచేసిన సభలో విద్యా దీవెన నిధులు విడుదల చేసి రాష్ట్రమంతా విజయవంతం అయిందని,అలాగే గతంలో అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని,తీసుకుని వచ్చి అప్పుడు కూడా భారీసంఖ్యలో ప్రజాభిమానులు పాల్గొనడం జరిగిందని, అదేవిధంగా ఈ భీమవరం సభకి లక్షమంది హాజరై విజయవంతం చేస్తారని ఆయన అన్నారు, నర్సాపురం పార్లమెంట్ సభ్యురాలు గూడూరి ఉమ బాలమాట్లాడుతూ,మహిళల అభిమానిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, ఈ ప్రాంత మహిళలు ఎప్పుడెప్పుడు మా నాయకుడిని చూద్దామా అని ఆశ కలిగి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి నివేదికలపై జిల్లా పరిషత్ సమావేశంలో సమీక్ష

ఏలూరు,మేజర్న్యూస్: ఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈసమావేశంలో ప్రణాళిక ,ఆర్థిక స్థాయి కమిటీ,గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ, విద్య, వైద్య సేవలు, మహిళా సంక్షేమం, సాంఘీక సంక్షేమం, ఉపాధిహామీ పనులు, రోడ్లు, భవనాలు, పంచాయితీరాజ్ పనులు, త్రాగునీరు, విద్యుత్, రబీ సీజన్ లో ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర అభివృద్ధి అంశాలపై వివిధ శాఖల అధికారులు తమతమ ప్రగతి నివేదికలను సమర్పించారు.సమావేశంలోచర్చించారు. సమావేశం లో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిప్యూటీ సిఇవో నిర్మలా జ్యోతి, వివిధ శాఖల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లు వేయండి

నరసాపురం, మేజర్ న్యూస్ : అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయుచున్న ఎన్డీఏ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 3వవార్డులో అభ్యర్థులతరఫునప్రచారం నిర్వహించా రు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి శంకు భాస్కర్ నాయుడు, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, భూపతి నరేష్, మల్లాడి మూర్తి నందా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన యంయల్ఏ అభ్యర్థి బొమ్మడి నాయకర్ బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతిరాజుశ్రీనివాసవర్మలకుఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు.తెలుగుదేశం , జనసేన , బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి

యనమల,చింతమనేని

పెదవేగి,మేజర్న్యూస్: యాదవుల్లో ఎంతో మంది పేదవర్గాల వారు జీవాలను పెంచుతు ఉపాధి పొందుతున్నారని, అటువంటి వారికి దురదృష్టవశాత్తు మేక, గొర్రె వంటివి చనిపోతే ఆర్థిక భరోసా కల్పిస్తామని టిడిపి,జనసేన,బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. 'దెందులూరు నియోజకవర్గం కోసం ప్రభుత్వంతో పోరాడి మరీ నిధులు తెచ్చి అభివృద్ధి చేసే చింతమనేని ప్రభాకర్ వంటి నాయకుడు దొరకడం ప్రజల అదృష్టం అని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు అన్నారు. గంగన్న గూడెం శ్రీ కృష్ణ కన్వెన్షన్లో జరిగిన యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజి మంత్రి,టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు,ఏలూరు ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమికే తమ సంపూర్ణ మద్దతు అంటూ యాదవులు నినాదాలు చేశారు.

ఓటమి భయంతోనే జగన్పై చంద్రబాబు,పవన్ కుట్రలు

-ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆళ్ల నాని,కారుమూరి

ఏలూరు,మేజర్న్యూస్: వచ్చే ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని ఏలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. శ్రీరామ్ నగర్లోని సారధి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో వైసిపి ఏలూరు నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, బూత్ కన్వీనర్లు, ఇన్చార్జులు,ముఖ్య కార్యకర్తలతో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఆళ్లనాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని,ఒంటరిగా పోరాడుతున్నారని,పెత్తందార్లు,భూస్వాములు అవినీతిపరుల పక్షాన దుష్టశక్తులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉన్నారని చెప్పారు. పేదల పక్షాన నిలిచిన జగన్మోహన్ రెడ్డి విజయం ఖాయమని తేలిపోయిందనిపేర్కొన్నారు.ఈ కారణంగా ఈర్ష్య, ద్వేషాలతో అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని తెలిసిన చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కుట్రపూరితంగా వ్యవహరిస్తూ జగన్మోహన్ రెడ్డి పై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.నెల రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఏలూరు జిల్లాలోని ఎంపీ స్థానంతో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులే గెలవాలన్నారు. ఆదిశగా వైసిపి నాయకులు, కార్యకర్తలు పోరాడాలని, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.

–18వ తేదీన నామినేషన్ : ఆళ్ళనాని

ఈనెల 18వ తేదీన నామినేషన్ వేస్తున్నట్లు కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ఆళ్ళనాని ప్రకటించారు.శ్రీరామ్ నగర్లోని క్యాంప్ కార్యాలయం నుండి ఉదయం 9 గంటలకు పాదయాత్రగా బయలుదేరి అశోక్ నగర్, డీమార్ట్, సుబ్బమ్మ దేవి హై స్కూల్, చేపల తూము సెంటర్,12 పంపులు సెంటర్, కొత్తపేట గంగానమ్మ గుడి, పాత బస్టాండ్, బిర్లాభవన్ సెంటర్, గడియార స్తంభం మీదుగా తాసిల్దార్ కార్యాలయం చేరుకుని నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కుటుంబ సభ్యులందరూ వేలాదిగా పాల్గొనాలని సూచించారు. వైసిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మంచి చేశారని, ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని చెప్పారు. ప్రతిపక్షాలు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నాయని వైసిపి క్యాడర్మొత్తంఅప్రమత్తంగ ఉండాలని సూచించారు. చంద్రబాబు నాయుడుకు పార్టీని తాకట్టుపెట్టి నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులను పవన్ కళ్యాణ్ నట్టేట ముంచాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, ఏపీ సాహిత్య అకాడమీ చైర్పర్సన్ పిల్లంగొళ్ళ శ్రీలక్ష్మి, ఏపీ మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నేరుసు చిరంజీవిలు, మాజీ చైర్మన్ మంచెం మై బాబు,కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గుర్నాథ్, నీతు విజయ్ కుమార్ జైన్, కార్పొరేటర్లు, అనుబంధాల సంఘాల నాయకులు,కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కార్మికుల పిల్లలను డాక్టర్లు, ఇంజనీర్లుగా చేసిన సీఎం జగన్

-భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాం

-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి

తణుకు,మేజర్న్యూస్: కార్మికుల పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లను చేయాలనే తపనతోనే సంక్షేమంలో విద్యారంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికశాతం ప్రాధాన్యతనిచ్చారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో భవన కార్మికుల సంఘ సభ్యులతో సంఘ భవనంలో నిర్వహించినఆత్మీయసమావేశంలో ఆయన మాట్లా డారు. గతంలో కార్మికుల పిల్లలు అదే పనుల్లో స్థిరపడే వారని, కులవృత్తుల్లో ఉన్న వారి పిల్లలు అదే వృత్తిలోకి వచ్చే పరిస్థితి ఉండేదని అన్నారు. సీఎం. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి విద్య ద్వారా పేద కుటుంబాన్ని ఉన్నతస్థాయికి చేర్చవచ్చని తద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయవచ్చని నిరూపించారన్నారు. మీ కుటుంబసభ్యుడిగా మీలో ఒకడిగా మీకు అందుబాటులో ఉంటానని, నాతో ఏ పనిఉన్నా నన్ను కలవాలంటే ఎలాంటి సిఫార్సులు అవసరంలేదని నేరుగా తనను కలవవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా సంఘం తరపున మంత్రి కారుమూరికి తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందచేయగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పాడు. అనంతరంమంత్రి కారుమూరిని సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఇంటి వీరన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నరాల వెంకటేశ్వరరావు, సంఘ తణుకు అధ్యక్షుడు కొమ్మన విష్ణు, కోశాధికారి సుంకర ప్రసాద్,పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.బాబూరాజేంద్రప్రసాద్, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, మంగెనసూర్య,మారిశెట్టిశేషగిరి,గారపాటి సత్య నారాయణ, శంకర్ విలాస్ చిన్ని, కుడుపూడి చందర్రావు, రామకృష్ణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో వైసీపీ అంకం ముగుస్తుంది

-కోడి కత్తిలాగానే రాయి నాటకం

-మాజీ ఎమ్మెల్యే పులపర్తి ,ఎంపి రఘురామకృష్ణంరాజు

భీమవరం,మేజర్న్యూస్:నెలరోజుల్లోనేవైసీపీ అంకం ముగిసిపోతుందని, ఐదేళ్ల దుష్టపాలనకి చరమాంకమేనని మాజీ ఎమ్మెల్యే, జనసేన భీమవరం అసెంబ్లీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం 27వ వార్డుకు చెందిన కోడి రాజు, బండి రమేష్ ఆధ్వర్యంలో 400 మంది జనసేన పార్టీలోకినరసాపురంఎంపికనుమూరి రఘురామ కృష్ణంరాజు,ఉమ్మడిఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్ సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పులపర్తి మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం నుంచి వైసీపీని తరిమికొడదామని, జనసేన, టీడీపీ సమన్వయంతో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అన్నారు. నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ జగన్కు మళ్ళీఓటువేస్తే మీరునిలుచున్న నేలను కూడా అమ్మేస్తాడని,కోడి కత్తిలాగానేరాయినాటకంతో జగన్అడ్డంగా దొరికేశారని, హత్యాయత్నం అనేది సింపతీ కోసం ఆయన ఆడిన డ్రామానేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోటికలపూడి చినబాబు,జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్,బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, కత్తుల నిలేంద్ర, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, భీమల శ్రీరామ్మూర్తి, జనసేన, టీడీపి మండలనాయకులు ,అభిమానులు ,కార్యకర్తలు,వీరమహిళలు పాల్గొన్నారు.

18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకారం

–జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్న్యూస్: ఈ నెల 18 నుండి నామినేషన్ల ప్రక్రియను నిర్వహించడానికి అన్ని ముందస్తు చర్యలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, 18వ తేదీ నుంచి నామినేషన్ల ను స్వీకరించడం జరుగుతుం దన్నారు. నామినేషన్లదాఖలకు చివరి తేదీ 25వ తేదీఅని, 26న నామినేషన్లను పరిశీలించడం జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ 29వ తేదీ అని, మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుందని, జూన్ 4వతేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలని, అన్ని రకాల డాక్యుమెంట్లు సక్రమంగాఉంటే నామినేషన్లనుఅనుమతించడం జరుగుతుంద న్నారు. చివరి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకుమాత్రమే నామినేషన్లను స్వీకరించడం జరుగుతుం దని, 3 గంటలకన్నా ఒక్క సెకండ్ దాటినా ఎన్నికల కమీషన్ సూచనల మేరకు నామినేషన్ తీసుకోవడానికి అవకాశం ఉండదన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గంకోసంఫారం–2ఏ,అసెంబ్లీ నియోజక వర్గం కోసం ఫారం–2బి సమర్పించాలని, నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించబడదన్నారు.అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. 2కంటే ఎక్కువ నియోజక వర్గాల నుండి అభ్యర్థులు నామినేషన్లను ఫైల్ చేయలేరన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో గరిష్టంగా 3 వాహనాలు అనుమతించబడతాయని,5 మంది వ్యక్తులు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్లోకి అనుమతి ఉంటుందన్నారు.

తాగునీటి సమస్యపై ఆందోళన వ్యక్తం చేసిన సర్పంచులు

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్: వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు సర్పంచులు కోరారు. మండల పరిషత్ సాధారణ సమావేశం ఎంపీపీ మైలా బత్తుల సోనీ అధ్యక్షతన సోమవారం ప్రారంభమైంది. వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ సభలో వివిధ గ్రామాల సర్పంచులు ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల చెరువులలో ఉన్న తాగునీరు రంగు మారే అవకాశం ఉన్నదని, నీరు చిక్కబడితే తాగేందుకు అవకాశం ఉండదని దీనికి సంబంధించి నీటిపారుదల శాఖ అధికారులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. లక్ష్మేశ్వరం, తూర్పు తాళు ళ, రుస్తుం బాధ ప్రాజెక్టుల ద్వారా తాగునీరు సారపరా అయ్యే గ్రామాల్లో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ సోనీ మాట్లాడుతూ ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండేలా ఉన్నదని తాగునీరు సరఫరాలో అధికారులు అలసత్వం వహించవద్దు అని అన్నారు.ఎంపీడీఓ ఎంవి రమణారావు, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, పంచాయతీల విస్తరణ అధికారి ఆంజనేయ శర్మ వివిధ శాఖలఅధికారులు మాట్లాడారు. కార్యాలయ సూపరింటెం డెంట్ వీరభద్ర రావు, వాసు, సురేష్, శ్రీరామ్తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపిలో 100 మంది ముస్లిం యువత చేరిక

ఏలూరు,మేజర్‌న్యూస్: స్థానిక 47 డివిజన్‌కు చెందిన 100 మంది ముస్లిం యువత షమ్మీర్, అర్గ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని,ఏలూరు ఎమ్.పి. అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్.ఎల్.ఏ. ఆళ్ల నాని మాట్లాడుతూ కుల, మత రహితంగా అన్ని వర్గాలకు సంక్షేమం ఇంటింటికి మధ్య దళారులు లేకుండా సి.ఎమ్. జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని, మనమంతా రానున్న ఎన్నికల్లో వై.ఎస్.ఆర్. పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సజన్,జానీ, అబ్దుల్లా, ఆలీ,జలాలు,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని వృద్ధులకు దుస్తులు పంపిణీ

భీమడోలు, మేజర్‌న్యూస్ : భీమడోలులో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు సోమవారం కూడా కొన సాగాయి. దీనిలో భాగంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి .రాజారావు తమ సీనియర్ మరియు ఉభయ రాష్ట్రాల హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. రోనాల్డ్ రాజు సహాయ సహకారాలతో భీమడోలు వంతెన వద్ద వేసవి సేద పేర ఒక చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి సోమవారం ప్రారంభించారు. ఇదే క్రమంలో అర్జావారిగూడెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సత్కరించారు. ఆయన సంస్కరణార్థం వృద్ధులకు కండువాలు, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

10,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448,
- 7702003584, 7569562076, 7569597910

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లాలో ప్రస్తుత రబి పంటకు సంబంధించి ఇంతవరకు 873 మంది రైతుల వద్ద నుండి రూ.15.65 కోట్ల విలువైన 10,442.520 మెట్రిక్ టన్నుల ధాన్యమును ఆన్లైన్ ద్వారా కోనుగోలు చేసి, అనుసంధానము చేయబడిన రైస్ మిల్లులకు రాండమ్ సెలెక్షన్ ద్వారా తరలించడం జరిగిందని జిల్లా జాయింట్ కలక్టర్ బి లావణ్య వేణి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు 2,751 మంది రైతులకు చెందిన 27,356 మెట్రిక్ టన్నుల ధాన్యమును విక్రయించుటకు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు . కనీస మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు ఏలూరు జిల్లాలో 120 ఆర్ బి కె లలో ధాన్యం కొనుగోలు కేంద్రములు 66 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా తగు సిబ్బందితో మరియు అవసరమగు అన్ని సౌకర్యములతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమయంలో వచ్చు రైతుల ఫిర్యాదులను స్వీకరించుటకు మరియు పరిష్కరించుటకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584 ,75695 62076, 7569597910 ఏర్పాటు చేశామన్నారు.

గతంలో కోడికత్తి - తాజాగా రాయి

సరికొత్త డ్రామాలాడుతున్న సైకో సీఎం : బడేటి చంటి

ఏలూరు,మేజర్‌న్యూస్: తన రాజకీయ దాహం కోసం అమాయకులను బలిచేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ రాయిడ్రామాకు తెరలేపారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడిఅభ్యర్థి బడేటిచంటిఆరోపించారు.ఏలూరు నియోజక వర్గంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర లక్ష్య సాధన దిశగా కొనసాగుతోంది.ఇందులో భాగంగా ఏలూరు 37, 38 డివిజన్‌ల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పాల్గొన్నారు. చాణిక్యపురి కాలనీ గాంధీబొమ్మ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా సంకల్పయాత్రలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటింటికీ వెళ్ళి కూటమి అధికారంలోనికి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయినశివప్రసాద్,జనసేన నగర అధ్యక్షులు

నాగిరెడ్డి కాశీ నరేష్,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నాయుడు సోము,37 వ డివిజన్ కార్పొరేటర్ నాయుడుపృద్విశారదా,ఈతకోట శ్రీనివాస్, మాగంటి ప్రభాకర్, వెంకన్న,గోవింద్, ఠాగూర్, శిలా దుర్గాప్రసాద్, అది,జనసేన డివిజన్ ఇంచార్జ్ గరపాటి ప్రేమ్,టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు,కార్యకర్తలుమహిళలు పాల్గొన్నారు.

వైసీపీలోకి భారీగా శెట్టిబలిజల చేరికలు

పెనుగొండ, మేజర్‌న్యూస్:ఆచంట నియోజకవర్గంలో రోజురోజుకు శెట్టి బలిజలు టీడీపీకిషాక్ ఇస్తున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి శెట్టిబలిజలు వైఎస్సార్ సీపీలోకి భారులు తీరుతున్నారు. ఈ కోవలోనే కరుడు కట్టిన టీడీపీ పాలెంగా పేర్గాంచిన పెనుగొండ మండలం పితాని వారి పాలెం నుంచి వందలాది మంది నాయకులు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. సోమవారం తూర్పుపాలెంలో జరిగిన కార్యక్రమంలో పితాని బ్రదర్స్, గుత్తుల బ్రదర్స్ ఆధ్వర్యంలో పలువురు శెట్టిబలిజ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, గుత్తుల రాంబాబు, పితాని సత్యనారాయణ, కుడిపూడి సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు లబ్ది

- నిమ్మల సూర్యకుమారి

పోడూరు, మేజర్‌న్యూస్:మండలం జున్నూరులో రెండో రోజు సోమవారం ఆమె టిడిపి జనసేన బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ఉమ్మడి అభ్యర్థి, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మరోసారి గెలిపించాలంటూ ప్రజలను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అమలు జరిగే సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంచారు. ఈ సందర్భంగా సూర్య కుమారి మాట్లాడుతూ ఏడాదికి మూడువంట గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, కుటుంబంలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ 15 వేలు చొప్పునఅందించడం జరుగుతుందన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్క సూర్యనారాయణ పాలవలస తులసిరావు దాసరిరత్నారాజుజీకే మేడిశెట్టి బుజ్జి గొరిగి గోపాలకృష్ణ గుబ్బల శ్రీరామ్ పాల నాగలక్ష్మి వల్లూరి మాధురి దొమ్మేటి పార్వతి గూడూరి లలిత బాలం వరలక్ష్మి, జనసేన నాయకులు పితాని వెంకటేష్ వెంపాటల వంశీ మనెపల్లి శ్రీధర్‌నాయకులు పాల్గొన్నారు,

దాతల వితరణతో దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళు

అగిరిపల్లి,మేజర్‌న్యూస్ : సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన కృత్రిమ అవయవాలు మరింత సౌకర్యవంతముగా దివ్యాంగులకు ఉపయోగపడతాయని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ బి.వేణు గోపాలరెడ్డి అన్నారు.మండలంలోని తోటపల్లి గ్రామంలో గల ఎలిజబెత్ పాంటన్ లెగసీ ఆఫ్ హెూప్ – హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన రావిరాల జ్యోతి, విజయ వాడకు చెందిన వడ్డాది రాజు, అబ్దుల్ వజీరు ద్దీన్, ఒరిస్సాకు చెందిన టక్రి జ్యోతి, గన్నవరానికి చెందిన ప్రత్తి పాటి జేమ్స్‌లకు సోమవారం కృత్రిమ కాళ్ళను అయన అంద చేశారు. కృత్రిమ కాళ్లకు ఆర్థిక సహాయం అందచేసిన వల్లభనేని లక్ష్మి కమల, లయన్.చలమలశెట్టి. మనోజ్‌కుమార్,శ్రీమతి.కాటా. శివనాగేంద్ర మ్మలను ఆయన అభినందించారు. అనంతరం, హీల్ పాఠశాలలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు వారి సహకారముతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను అయన ప్రారంభించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమములో శ్రీమ తి బి.సులేఖ, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

50 మంది యాదవులు టిడిపిలో చేరిక

లింగపాలెం,మేజర్‌న్యూస్: లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీలోకి భారీ చేరికలు. కొత్తపల్లి గ్రామంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో యాదవులు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకివచ్చిన యాదవులకు స్వాగతం పలుకుతూ,ఈ రాక్షస ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయం అని తెలియజేసారు.

గ్యాస్ పైప్‌లైన్ లీక్ ఎగిసి మంటలు

చెత్తకు నిప్పు అంటుకోవడం వల్లే
స్వల్ప అగ్ని ప్రమాదం : జిల్లా కలెక్టర్

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : ప్రధాన రహదారి చెంతన అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. మండలంలోని పెనుమల్లి శివారు సింగారం గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ గ్రామంలో అమర్చిన గ్యాస్ పైప్ లైన్ లీకైంది. ఈ క్రమంలో ఒక్కసారిగా మంటలు పైకి ఎగిసాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్ఐ డి వెంకట్ కుమార్ పోలీస్ సిబ్బందితో తరలివెళ్లి గ్యాస్ సిబ్బందికి సమాచారం అందించగా వారు గ్యాస్ వాలును కట్టివేసి మంటలను అదుపు చేశారు. దీంతో పెనుప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.పైప్ లైన్‌కు గ్యాస్ కంపెనీ సిబ్బంది మరమత్తులు నిర్వహించారు. సంఘటన స్థలాన్ని తాహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి పరిశీలించారు.

కాగా ముదినేపల్లి మండలం పెనుమల్లిలో గ్యాస్ పైప్ లైన్ లీక్ మూలంగా సమీపంలోని చెత్తకు నిప్పు అంటుకోవడం మూలంగా జరిగిన స్వల్ప అగ్ని ప్రమాద సంఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కానీ జరగలేదని జిల్లా కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. సంఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలిసు, రెవెన్యు సిబ్బంది అప్రమత్తమై గ్యాస్ కనెక్షన్ ప్రవాహాన్ని నిలిపివేసారన్నారు. సంఘటన స్థలంలో సంబందిత మెయిల్ గ్యాస్ కంపెని అధికారులు మరమత్తులు చేస్తున్నారన్నారు. సంబందిత పనులను మండవల్లి మండల తహసీల్దార్ పర్యవేక్షిస్తున్నరన్నారు. ఈసంఘటనపైఎటువంటిఆందోళన చెందనవసరం లేదన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఏలూరు,మేజర్‌న్యూస్: భారతదేశ లౌకిక వ్యవస్థని కాపాడటానికి ఏలూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావూరి లావణ్య, ఏలూరు శాసనసభ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావుకు ఓట్లు వేసి గెలిపించాలని 44,45 డివిజన్లు కొత్తపేట ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏలూరు నగరంలో నిర్మించి యున్న టిట్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీన పరచడానికి కృషి చేస్తామని,ఏపికి ప్రత్యేకహెూదాకై, ప్రభుత్వరంగసంస్థల పరిరక్షణ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాస్వత భవనం నిర్మించడానికి,కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అన్ని రకాల వైద్యం అందుబాటులో ఉండేలాగా కృషిచేస్తామని,ఏలూరు నగర అభివృద్ధికి, ఏలూరు నగరపాలక సంస్థలో విలీనమైన 7 గ్రామ పంచాయితీల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామోహన రావు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ సహాయ కార్యదర్శి కురెళ్ల ప్రసాద్, సిపిఎం నాయకులు కిషోర్,బి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్లో ప్రతిభ కనబరిచిన భాష్యం విద్యార్థులు

పెనుగొండ,మేజర్‌న్యూస్:స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో మదర్ థెరీసా చిల్డ్రన్స్ డెవలప్మెంట్ సొసైటీ వారు డిసెంబర్ మాసంలో నిర్వహించిన డ్రాయింగ్ మరియు హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కాంపిటేషన్ లో తమ పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి చిట్టూరి హర్షిత్ రెండు వేల రూపాయల నగదు,షీల్డ్,ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ సాధించాడని, అలానే యూకేజీ కి చెందిన ప్రత్తిపాటి వర్ణికా రాజ్, కే అశ్విన్, రెండవ తరగతి చెందిన బి.శాన్వి శ్రీ, మూడవ తరగతి చెందిన దంపనబోయిన దినేష్ మణికంఠ, నాలుగో తరగతికి చెందిన వడ్డీ షహనా, గుడిదేశి చరణ్ వెంకట్ సాయి, ఐదో తరగతి కి చెందిన మారేపల్లి జ్ఞాపిక, పదో తరగతి కి చెందిన గుడాల వేద షణ్ముఖి బంగారు పతాకాలను మరియు ప్రశంసా పత్రాలను పొందడం తమకెంతో గర్వకారణమని అన్నారు.అనంతరం జరిగిన అభినందన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, ఇలానే విద్యార్థులంతా అన్ని పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, బహుముఖ ప్రజ్ఞాశీలులు కావాలని కోరుకున్నారు.తమ విద్యార్థులను విద్యలోనే కాకుండా అన్ని రంగాలలో ఆటపాట–సృజనాత్మకత అంశాలలో నైపుణ్యతతో కూడిన విద్యను అందిస్తూ తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ , ఛాన్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రాజాజీ , ఉపాధ్యాయ– ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పార్టీ నుంచి భారీ చేరికలు

పెంటపాడు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలో నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్ నిర్వీర్యం చేశారని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి వైయస్ఆర్సీపీ నుంచి పెంటపాడు మండలం ప్రతిపాడు గ్రామ వైసీపీ నాయకుడు మజ్జి అప్పారావు తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బొలిశెట్టి మాట్లాడుతూ త్రాగునీరు, రోడ్లు సైతం వేయలేని స్థితిలో ఈ ఐదేళ్ల పరిపాలన కొనసాగిందని దీనికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జనసేన పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్త కష్టాల్లోనూ నేను ఉంటానని భరోసా ఇచ్చారు. జనసేన కుటుంబం జగమంత కుటుంబంగా మారిందని తాడేపల్లిగూడెంలో వైసీపీ ఖాళీ అవుతుందని అన్నారు. కార్యక్రమంలోతోట గోపి, పైబోయిన రఘు, పైబోయిన వెంకటరామయ్య, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, జగత సోమశేఖర్, వీర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం



ఏపీకి ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదు
బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్

కైకలూరు, మేజర్ న్యూస్ : స్థానిక సిఎన్ఆర్ గార్డెన్లో వెలమ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా కైకలూరు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడతూ నీతికి నిజాయతి కి మారు పేరు మీరు చరిత్ర లో వెలమలకు ఎంతో ప్రాధాన్యత ఉంది అని అన్నారు .వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకున్న ప్రజలు పూర్తిగా మోసపోయారు. పేద ప్రజలకు కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు జగన్ ప్రభుత్వం అని అన్నారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది..రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదు...ఏపీకి ఒక్క కంపెనీ కూడా రాలేదు అని తెలియజేశారు. కులం ,మతం , ప్రాంతం అనే భేదం లేకుండా మనమందరం కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని తెలిపారు . మన నియోజవర్గంలో కుటుంబ పాలన సాగుతుంది ల్యాండ్ , సాండ్ మాఫియా , రౌడీ రాజ్యం బెదిరింపులు పోలీస్ స్టేషన్ లో పెట్టి కొట్టడం వంటివి నియోజవర్గం జరుగుతున్నాయని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదు అని చెప్పారు. మాధవ్ మాట్లాడుతూ ఈ రోజు ఇక్కడ పరిస్థితులు గమనిస్తే నాకూ అర్థం అయ్యింది కామినేని గెలుపు డిక్లర్ అయ్యింది అని కితాబ్చించారు. కామినేని మంత్రిగా ఆయన అనేక మంచి పనులు చేశారు మనం అందరం కలిసి కామినేని శ్రీనివాస్ కి మద్దతు తెలియాజేసి ఆయనను గెలిపిచుకుందాం అని తెలిపారు. అనంతరం ఎన్డీఏ కూటమిలోకి కామినేని శ్రీనివాస్ సమక్షంలో వైసిపి నుంచి కైకలూరు జడ్పీటీసీ సభ్యురాలు కూరేళ్ల బేబీ, వైసిపి సీనియర్ నాయకుడు ప్యాట్రిక్ పాల్, వీరితో పాటు మరికొంతమంది. పార్టీ వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వెలమా సంఘ నాయకులు, మరియు భలే యేసు రాజు, కొల్లు బాబి,తెలుగుదేశం, బీజేపీ , జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి రివర్ చారిటబుల్ చేయూత

ఏలూరు,మేజర్‌న్యూస్: రివర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఏలూరు మండలంలో కొత్తపేటలో నివాసం ఉంటున్న కిడ్నీ బాధిత రోగికి సహాయం అందించారు. పేషెంట్ అయిన రాయి గంగాధర్ రావుకి రివర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20వేల రూపాయలు చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాటూరి సుధాకర్,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావడం అభినందనీయం

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: వికలాంగులను,వృద్ధులను ఆదుకోవడానికి దాతలు ముందుగా రావడం అభినందనీయమని భాస్కర్ హెల్ప్ వేర్ సొసైటీ భారతి హెల్ప్ వేర్ సొసైటీ సభ్యులు కాగిత భాస్కరరావు అన్నారు. సోమవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి దివ్యాంగులు ఆశ్రమము మరియు వృద్ధాశ్రమమును దాతల సహకారంతో కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.అలాగే వృద్ధులకు దివ్యాంగులకు వేరువేరుగా నూతనముగా రెండు భవనాలను నిర్మించినట్లు ఆయన తెలిపారు. వాటి పరికరాల నిమిత్తం ద్వారకాతిరుమల గ్రామవాసి రామాయణం కేశవాచారి 30 వేల రూపాయలు విలువ గల తలుపులను అమర్చారు.నూతన భవనాలు ప్రారంభోత్సవ సందర్భంగా ఆయనను ఆశ్రమ నిర్వాహకులు దృశ్యాలువా కప్పి అభినందించారు. ఈ క్రమంలో దివ్యాంగులు వృద్ధులు ఆశ్రమ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

కార్మికుల నోట్లో మట్టి కొట్టారు - సంక్షేమ నిధి బొక్కిన జగన్

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: కష్టమే ఆయుధంలా జీవించే కార్మికుల నోట్లో మట్టి కొట్టి, వారికి ఇవ్వాల్సిన సంక్షేమ నిధిని జగన్ ప్రభుత్వం బొక్కేసిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం భవనంలో సోమవారం రాత్రి నవనిర్మాణ కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక మంత్రి కరోనా ఉన్న సమయంలో బెంగళూరులో కూర్చుంటే ప్రజల కష్టాలను తాము చూసామని మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు ఇస్తుంటే టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి పై మంత్రి కేసులు పెట్టించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు దువ్వ శ్రీను, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే హెూదా సాధ్యం.. కానూరి

నరసాపురం, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా వస్తుందని, రైల్వే జోన్, పోలవరం పూర్తవుతాయని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర్ కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని క్రీడాకారులు, ప్రముఖులను కలిసి ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపట్టణంలోని వ్యాపారాలను అస్తవ్యస్తం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి శ్రీనివాస్, చోడదాశి శ్రీధర్, గుబ్బల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పేరుకే స్మార్ట్ సిటీ - కానీ అన్ని సమస్యలే

-సుంకర వారి తోటలో తాగునీటి కష్టాలు తీరేదెన్నడు?

-పేరు గొప్ప - ఊరు దిబ్బ అనే విధంగా వ్యవహరిస్తున్న కార్పోరేషన్ అధికారులు

ఏలూరు కార్పోరేషన్,మేజర్ న్యూస్: ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న సుంకర వారి తోట 6వ డివిజన్ ఫేజ్ వన్ ,ఫేజ్‌టు పరిధిలో కొద్ది రోజుల నుండి త్రాగునీటి కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ సమస్యపై నగరపాలక సిబ్బంది ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చాప కింద నీరులా మారింది. అసలుకే ఎండాకాలం కావడంతో ఎండలు తీవ్ర ప్రభావం చూపించడంతో కాలనీ వాసులు మరింత త్రాగునీటి ఇబ్బందులకు గురవుతున్నారు.ఇదే అదునుగా అవకాశాన్ని వాటర్ ప్లాంట్ వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకునే విధంగా త్రాగునీరును అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. గత 2 రోజుల నుండి త్రాగునీటి సమస్యపై స్థానిక కార్పొరేటర్ కు ,నగరపాలక సంస్థ కమిషనర్ వద్దకు ఎన్నిసార్లు తిరిగినా ఉపయోగం లేకుండా పోతోందని, ఓట్లు అడగడానికి తప్ప ఆసమస్యల వైపు చూసే నాయకుడే లేడని కాలనీవాసులు మండిపడ్డారు.

ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టి పట్టనట్టు వ్యవహరించడంతో సుంకరి వారి తోట కాలనీవాసులు వారి పిల్లలతో బయటకు వచ్చి ఖాళి బిందెలతో నిరసన తెలిపారు.కాగా సోషల్ మీడియాలో సుంకరవారితోట తాగునీటి సమస్య వెలుగుచూడడంతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా : కలవపూడి శివ

కాళ్ళ,మేజర్న్యూస్:మాజిఎమ్మెల్యేవేటుకూరివెంకట శివరామరాజు (కలవపూడి శివ) సోమవారం పాతాలమెరక, పల్లె పాలెం,దొడ్డనపూడి గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ రైతులకు, యువతకు, మహిళలకు, ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.

గతంలో తాను అభివృద్ధే ధ్యేయంగా పనిచేశానని దానిని ప్రజలు గుర్తుంచుకొన్నారు. ఆ అభిమానంతోతనను ఇప్పుడు అపురూపంగా ఆదరిస్తున్నారని అన్నారు. ప్రజలు ఆదరిస్తున్న తీరును ఎప్పటికీ మర్చిపోనని వారికి మరిన్ని సేవలు చేస్తానని చెప్పారు. తనను మంచి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట ఆయా గ్రామ ప్రజలు నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో శివతో కలసి నడిచారు. ప్రచారం అనంతరం పల్లె నిద్రలో భాగంగా రాత్రి సమయంలో డొద్దనపూడి గ్రామం నందు బస చేశారు.

17న ఏలూరులో టిడిపి దళితుల ఆత్మీయ సమావేశం

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు ఎంపి క్యాంపు ఆఫీస్‌లో జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ,జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు జింజు మోజెష్, ఏలూరు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెద్దాడ వెంకట రమణ పాల్గొన్నారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఏలూరు లోని టోబాకో మర్చేంట్ ఛాంబర్ హాల్ నందు ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ జిల్లా దళితుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిడిపి, జనసేన, బిజెపి దళిత సోదర, సోదరీ మణులు పాల్గొనాలి అని జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో కంపా విఠల్ బాబు, పైడిమాల యుగంధర్ ,గంటా గోపి పాల్గొన్నారు.

పామాయిల్ రైతులతో రోషన్,మహేష్ సమావేశం

చింతలపూడి,మేజర్న్యూస్: చింతలపూడి నియోజకవర్గం ఊటసముద్రం గ్రామంలో పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి సొంగ రోషన్ కుమార్, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ పాల్గొన్నారు. పామాయిల్ రైతుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తాము అని హామి ఇచ్చారు.

అనుమానాస్పద స్థితిలో యవకుడి మృతి

పాలకొల్లు,మేజర్ న్యూస్: ఒక ఐస్ పార్లర్ నందు పనిచేస్తున్న, ప్రకాశం జిల్లా కు చెందిన పాలుగొండ్ల సంజీవరెడ్డి (24) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇతని స్వగ్రామం అనికేపల్లి. ఈ వ్యక్తి ఐస్ పార్లర్ నందు కొన్ని నెలలగా పని చేస్తున్నాడు. ఇతనితో పాటు మరో నలుగురు వ్యక్తులు అదే ఐస్ పార్లర్ నందు పనిచేస్తూ, సాయంత్రం షాపు నందే నివాసముంటున్నారు, తెల్లారి చూసేసరికి విగత జీవుడుగా పడి ఉండడం తోటి వ్యక్తులను ఆశ్చర్యం కలిగించింది, మరుసటి రోజు మృతుని తల్లి,చెల్లి, కొందరు గ్రామస్తులు కలిసి పాలకొల్లు వచ్చి, షాపు యజమానిని కలిసారు, స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు పోస్టుమార్టం కోసం మార్చురీ రూమ్లో, ఉన్న శవాన్ని చూసి బోరున విలపించారు, పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిసి ఫుటేజ్‌ను పరిశీలిస్తామని తెలిపారు. మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది, మృతి చెందిన యువకుడి తల్లి చెల్లి ప్రకాశం జిల్లా వారి గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు నిరీక్షణ చేశారు.

అందరికీ రిజర్వేషన్లు అందిన నాడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

ముసునూరు, మేజర్ న్యూస్: ముసునూరు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ కోఆర్డినేటర్ బుడుపుల జయశ్రీ, అంబేద్కర్ యూత్ సభ్యులు బుడుపుల యశస్విని, బుడుపుల యేషయ్య లు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేదలకు విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్ల ద్వారా అంబేద్కర్ అందించినట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అందరికీ రిజర్వేషన్ ఫలాలు అందిననాడే అంబేద్కర్ కు నిజమైన నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుపి సావేలు, దాసరి యువరాజు, బుడుపుల రవిచంద్ర, జక్కుల జాషువా, కొండా వినోద్, బుడుపుల యాకోబు, కొండా ప్రమోద్, బుడుపుల అశోక్, ప్రవీణ్, బుడుపుల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌తో జలవనరుల శాఖ ఎస్ఇ భేటీ

ఏలూరు,మేజర్న్యూస్: స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో నూతన నంగా జలవనరుల శాఖ ఏలూరు సర్కిల్‌కి సూపురిం టెండింగ్ ఇంజినీర్‌గా భాధ్య తలను చేపట్టిన ఎంఎస్ఎస్ రవిబాబు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ ఎస్ఇకి జిల్లాలో తాగునీరు,సాగునీరు సకాలంలో అందిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికల నేపథ్యంలో రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ విధులు

ఏలూరు,మేజర్న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నేషనల్ హైవే, స్టేట్ హైవే,ఇతర రహదారి మార్గాలలో రాత్రి వేళల్లో పకడ్బందీగా పోలీసులు గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు రాత్రిపూట వాహనదారులకు ఫేస్‌వాష్ కార్యక్రమాలను ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహిస్తోంది.

నేర నియంత్రణ చర్యలు,సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో అప్రమతముగా ఉండాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలతో ఏలూరు,జంగారెడ్డి గూడెం పోలవరం,నూజివీడు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పూట గస్తీ విధులలో జిల్లా పోలీసులు పటిష్టంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బీట్ అధికారులు తనిఖీలు ,సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి నగదు,నాటు సారా,మద్యం అక్రమ రవాణా జరగకుండా అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో లాడ్జిలో రైల్వే, బస్సు సేషన్లో కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అనుమానిత వ్యక్తులని ప్రశ్నిస్తున్నారు. ఎటువంటి నేరాలు జరగకుండా జిల్లా పోలీసులు గస్తీ తిరిగుతు నేర నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.

వాలంటీర్ల రాజీనామా

కుక్కునూరు మేజర్ న్యూస్ : మండలంలో గల మారడుబాక గ్రామ సచివాలయంలో వాలంటీర్లుగా చేస్తున్న కొందరు తమ ఉద్యోగాలకు రాజీనామా చేయడం జరిగింది జీతాలు నిచ్చిన జగనన్నకు మద్దతుగా తమ వంతు బాధ్యతగా పదవులకు రాజీనామా చేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి ఎన్నికల్లో ప్రచారం చేయటం జరుగుతుందని అలాగే తమ యొక్క రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో నరసింహ రావుకి అంద చేయటం జరిగిందని వారు అన్నారు.

భీమడోలు మండలంలో వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష

భీమడోలు,మేజర్న్యూస్ : నాణ్యతా ప్రమాణాలకు లోబడి పండిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు షేక్ హబీబ్ బాషా హామీ ఇచ్చారు. ఆయన భీమడోలు మండలంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో ధాన్యాన్ని ఆరబోసిన రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయాయని అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం లెక్కింపు, అందుబాటులో గల గోనె సంచులు, ధాన్యం రవాణా ఇతర అంశాలపై రైతులతో ను,వ్యవసాయ అధికారులతోను చర్చించారు. అనంతరం సూరప్పగూడెంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ గల సచివాలయ వ్యవసాయ సహాయకులు శైలు భాను తేమ శాతం లెక్కింపు , రైతుల అవసరాల మేరకు ధాన్యం సంచులను అందుబాటులో ఉంచటం అంశాలను వివరించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా సేకరించిన సుమారు 30 టన్నుల ధాన్యాన్ని రవాణా కు అవసరమైన రవాణా వాహనాలను సిద్ధం చేయడం వంటి అంశాలను వివరించారు.

భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ, మండల పరిధిలో ఇంతవరకు 6,440 ఎకరాల విస్తీర్ణంలో కోతలు పూర్తయ్యాయని తెలిపారు. రైతుల అవసరాల కోసం మండల పరిధిలో గల 13 రైతు భరోసా కేంద్రాల వద్ద ఐదు లక్షల గోనె సంచులు సిద్ధం చేశామని తెలిపారు. ఇంతవరకు 5,086 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించినట్లు వివరించారు. వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు పి .ఉషారాజకుమారి భీమడోలు సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోళ్ళు. ఇతర పరిస్థితులను సంయుక్త సంచాలకుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో భీమడోలు సాంకేతిక వ్యవసాయ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కళ్యాణ మహెూత్సవములు

పాలకొల్లు, మేజర్ న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఏప్రిల్ 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు శ్రీ పార్వతీ సమేత శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వార్ల, శ్రీ లక్ష్మీ సమేత శ్రీ జనార్ధన స్వామి వారి కళ్యాణ మహెూత్సవములు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి ఏళ్ళ సూర్యనారాయణ తెలిపారు, ప్రత్యేకమైన అభిషేకాలు స్వామివారి రథోత్సవం త్రిశూల స్థానం పుష్పోత్సవం అమ్మవారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేయనున్నట్లు తెలిపారు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అలాగే, మే 5వ తేదీన అఖండ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని ఈవో వివరించారు,

న్యాయంపల్లిలో సూపర్ సిక్స్

పథకాలు వివరించిన చింతమనేని రాధారాణి

పెదవేగి,మేజర్న్యూస్ : బాబు వస్తేనే ప్రజల బతుకులు బాగవ్వుతాయని దెందులూరు మాజీఎమ్మెల్యే చింతమనేని వెంకట రాధారాణి అన్నారు. పెదవేగి మండలం న్యాయంపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మ ఖ్యమంత్రిగా ఉన్న సమయంలో యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెండుగా ఉండేవన్నారు.

పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ సమస్య అనేది ఉండేది కాదని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిననాటినుంచి దాడులు, దౌర్జన్యాలే ఆలంబనగా పాలన సాగుతోందని, దీంతో ప్రజలు ఎప్పుడెప్పుడు వైసీపీ ఇంటికి పంపించాలా అని ఎన్నికలకోసం ఎదురుచూస్తున్నారని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతిఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొప్పన సుధాకర్, దావులూరి శ్రీనివాసరావు, కొమ్మిన సత్తిబాబు, కొడాలి రవిబాబు, కొమ్మిన అంజనేయులు, నాగభూషణం, వెంకటేశ్వరరావు, కొమ్మిన శశికళ, దావులూరి సునీత, రావూరి నాగమణి, పెద్దిన రాజ్యలక్ష్మి. . కొమ్మిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా భీమడోలు జంక్షన్లో డెమో ప్రదర్శన

భీమడోలు ,మేజర్న్యూస్ : భీమడోలు అగ్నిమాపక కేంద్రం అధికారి జి .నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు సోమవారంతో రెండవ రోజుకి చేరాయి. దీనిలో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్తి ,ప్రాణాలను కాపాడే క్రమంలో అగ్నిమాపక సిబ్బంది చేపట్టే వివిధ అంశాల గురించి భీమడోలు బస్టాండ్ వద్ద డెమో ప్రదర్శన నిర్వహించారు. దీనిలో భాగంగా 30 మీటర్ల ఎత్తులో సైతం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు దానిని అదుపు చేసేందుకు వినియోగించే సింగిల్ జెట్ విన్యాసం, తక్కువ ఎత్తులో అగ్నిప్రమాదం జరిగినప్పుడు తక్కువ నీటి వినియోగంతో మంటలను అదుపు చేసే రివాల్వింగ్ విధానంలో భాగంగా వినియోగించే కంట్రోల్ బ్రాంచ్ పైపులైన్ విన్యాసం, తీవ్రత తక్కువగా గల అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు. వాటి మధ్యకు వెళ్లి మంటలను అదుపు చేసే క్రమంలో సిబ్బందికి రక్షణ కలిగించే త్రిబుల్ జెట్ అంబ్రెల్లా (గొడుగు)విన్యాసం, రసాయన మరియు ప్రమాదాన్ని అదుపు చేసేందుకు నీటిని వినియోగించే అవకాశం లేని సమయంలో వినియోగించే ఫోమ్ జెట్ (నురగను వినియోగించే) విన్యాసాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సహాయ అధికారి నాగబాబుతో పాటు వివిధ కేడర్ల కు చెందిన అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు..

మేము సైతం సిద్ధం అంటున్న వాలంటరీలు

కైకలూరు, మేజర్ న్యూస్ : భుజబలపట్నం, కానుకొల్లు గ్రామాల వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తూ తమ సర్వీస్ కు రాజీనామా చేసి జగన్ వెంట నడవడానికి మేము సైతం సిద్ధం అంటూ కైకలూరులోని వైసిపి నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉన్నా శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణను మర్యాద పూర్వకంగా కలిసి మేము రాజీనామా చేసిన విషయం తెలియపరచారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ వెంకటరమణ సమక్షంలో వైస్సార్సీపీ లోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం తెలిపారు. అనంతరం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు అందించటమే కాకుండా కరోనా వంటి విపత్కర సమయంలో మీరు అందించిన సేవలు మరువ లేనిదని అలాగే ప్రతి కుటుంబమునకు జగన్ అందిస్తున్న సంక్షేమాలను, అభివృద్ధిని తెలియచేయాలని అన్నారు.

వాలంటీర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు సేవలు చెయ్యటంలో మాకు కూడా బాధ్యతలు అప్పగించి గౌరవంగా జీవించేలా చేసారని, కానీ ప్రతిపక్ష నాయకులు కనీసం మేము చేస్తున్న సేవలను గుర్తించపోగా హేళనగా మాట్లాడుతున్నారని వారి తగిన విధంగా ఈ ఎన్నికలలో బుద్ధి చెబుతామని అలాగే జగన్‌ని, మిమ్మల్ని అధిక మెజారిటీతో గెలుపొందించటంలో మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు.లి